Telangana Today

# Maoist couple surrenders

CITY BUREAU
Hyderabad

A senior Maoist leader and Gaddar's contemporary, Mala Sanjeev, a DKSZC Secretariat Member, along with his wife Perugula Parvathi alias Deena, a State Committee Member (SCM), surrendered before the police on Thursday. Both carried a reward of Rs 20 lakh each.

Announcing the development, Rachakonda Commissioner of Police G Sudheer Babu said the couple was underground for 45 years and decided to join the mainstream.

"Seeing the support extended to those who have returned to the mainstream, they decided to lead a peaceful life with their families," said Sudheer Babu.

In 1980, Mala Sanjeev joined the Jana Natya Mandali (JNM) of CPI (ML), People's War under the leadership of Gummadi Vittal alias Gaddar and worked in it till 1986. As a key associate of Gaddar, he collaborated with members like Dappu Ramesh, Daya, Vidya, and Divakar in conducting various cultural programmes across 16 States in India. In 1982, he married Panjala Saroj alias Vidya, who in 2002 died in an exchange of fire in the forests of Ailapur in Kannaigudem mandal of Mulugu district.

"In 1996, he joined the armed wing of the CPI (ML) People's War Group, specifically the Manuguru Dalam, where he served as a Division Committee Member. In 2003, he was transferred to Dandakaranya Special Zonal Committee (DKSZC) and served as in-charge of Chaitanya Natya Manch," sad the Rachakonda Commissioner. During his association with Maoist Party, Sanjeev took part in three exchanges of fire.

Perugula Parvathi joined the party in 1992 and worked with Upper Plateau Dalam of CPI (ML) in Nallamala region. She was promoted as a State Committee Member in 2018.

Sudheer Babu appealed to all the Maoists who are natives of Telangana to return to their villages. "Each and every Maoist who gives up the CPI Maoist movement and joins the mainstream will be provided benefits under rehabilitation schemes," he said.

# మావోయిస్టు దంపతుల లొంగుబాటు




- రాచకొండ కమిషనర్ ఎదుట హాజరు
- 45 ఏండ్లుగా మావోయిస్టుగా పనిచేసిన సంజీవ్..
- ఒక్కొక్కరిపై రూ.20 లక్షల రివార్డు

**నవతెలంగాణ -హయత్‌నగర్**

దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న మావోయిస్టు దళ సభ్యులు, దంపతులు మాల సంజీవ్ అలియాస్ లెంగు దాదా, పెరుగుల పార్వతీ అలియాస్ దీనా వయోభారంతో గురువారం రాచకొండ సీపీ డాక్టర్ సుధీర్ బాబు ఎదుట లొంగిపోయారు. పూర్వవైభవాన్ని వీడి ప్రజా స్రవంతిలో చేరిన ఈ దంపతులు ఒక్కొక్కరిపై రూ. 20 లక్షల చొప్పున రివార్డు ఉండటం గమనార్హం. ఈ మేరకు ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో కమిషనర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 379 మంది మావోయిస్టులు లొంగిపో యినట్టు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యాప్రాల్ నివాసి అయిన మాల సంజీవ్ అలియాస్ లెంగు దాదా 1980లో సీపీఐ(ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరి గద్దర్‌కు ముఖ్య అనుచరునిగా, దళ సభ్యునిగా పని చేశారు. ప్రస్తుతం డీకేఎస్‌డీసీ సెక్రటేరియట్ మెంబర్‌గా ఉన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యురాలు (ఎస్‌సీఎం, డీకేఎస్‌జెడ్‌సీ), చైతన్య నాట్య మంచ్(డీకేఎస్‌జేడీసీ) సాంస్కృతిక ఉప సభ్యులు దీనా 1992లో మావోయిస్టు పార్టీలో చేరారు.

**పోరు వద్దు- ఊరు ముద్దు : రాచకొండ సీపీ**

మావోయిస్టులు పోరుబాటను వీడి ఊరు వాడ పట్టాలని రాచకొండ సీపీ డాక్టర్ సుధీర్ బాబు మావోయిస్టు నేతలకు సూచించారు. అజ్ఞాత మావోయిస్టులు నక్సలిజాన్ని వదిలి వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్టయితే రాష్ట్ర ప్రభుత్వం వారికి నగదు రివార్డు, పునరావాసం, సంక్షేమ పథకాలు అందేలా తగు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులకు జనం నుంచి కూడా సహకారం అందుతుందని, అందుకు తగు చర్యలు చేపడతామని తెలిపారు. కొంతమంది ప్రజాసంఘాల ముసుగులో శాంతి భద్రతలకు విఘాతం కల్పించే విధంగా ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో యువత చైతన్యవం తులుగా వ్యవహరి స్తున్నారని, ప్రభుత్వ వ్యతిరేక కార్య క్రమాలకు దూరంగా ఉంటున్నారని అన్నారు. మావోయిస్టు పార్టీలో రిక్రూట్‌మెంట్ పూర్తిగా తగ్గిపో యిందని చెప్పారు. చదువుకున్న వారు ఎవరూ మావోయిస్టు పార్టీలో చేరడం లేదన్నారు. అనేక దేశాల్లో ఈ మావోయిజం కనుమరు గైపోయిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటీ అడిషనల్ డీసీపీ షాకీర్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

- 45ఏళ్లు ఉద్యమంలో పనిచేసిన మాల సంజీవ్, దీనా దంపతులు
- గద్దర్‌తో కలిసి పనిచేసిన మాల సంజీవ్
- ఇద్దరిపై రూ. 20 లక్షల చొప్పున రివార్డు
- వివరాలు వెల్లడించిన రాచకొండ సిపి సుధీర్‌బాబు

**మన తెలంగాణ/సిటీబ్యూరో:** కీలక మావోయిస్టు దంపతులు రాచకొండ పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టు దంపతులు ఉద్యమంలో 45ఏళ్లు పనిచేశారు. మావోయిస్ట్ పార్టీకి చెందిన దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటరీ సభ్యుడు, గద్దర్ సమకాలికుడు మాల సంజీవ్ అలియాస్ అశోక్ అలియాస్ లెంగు దాదా, అతడి భార్య పెరుగుల పార్వతి అలియాస్ దీనా లొంగిపోయారు. ఈ దంపతులిద్దరూ నాలుగున్నర దశాబ్దాలపాటు మావోయిస్టు పార్టీలో పని చేశారు. ఇద్దరిపై చెరో రూ. 20 లక్షల రివార్డు ఉంది. ఎల్‌బి నగర్‌లోని రాచకొండ పోలీస్ కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి, యాప్రాల్‌కు చెందిన సంజీవ్ (62) 1980లో మావోయిస్టు పార్టీకి చెందిన జన నాట్య మండలిలో చేరాడు. పీపుల్స్ వార్‌లోని జన నాట్య మండలిలో గుమ్మడి విఠల్ అలియాస్ గద్దర్ నేతృత్వంలో చేరి, అందులో 1986 సంవత్సరం వరకు పని చేశాడు. గద్దర్ నాయకత్వంలోని జెఎన్ఎం బృందంలోని దప్పు రమేష్, దయ, విద్య, దివాకర్ తదితరులతో కలిసి భారత దేశంలోని సుమారు 16 రాష్ట్రాల్లో పీపుల్స్ వార్ వివిధ ప్రజా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింస్తూ గద్దరుకు ముఖ్య అనుచరుడుగా పనిచేసాడు. 1982లో కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ ప్రాంతానికి చెందిన పంజాల సరోజ అలియాస్ విద్యను వివాహం చేసుకున్నాడు. విద్య 2002 సంవత్సరములో మహదేవ్ పూర్ ఏరియా కమిటీ పరిధిలోని కన్నాయిగూడెం మండలం, ములుగు జిల్లాలోని అయిలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో ఆమె మరణించింది. 2007లో నాగర్ కర్నూల్ జిల్లా, పదర మండలం, వంకేశ్వరం గ్రామానికి చెందిన పెరుగుల పార్వతి అలియాస్ బొంతల పార్వతి అలియాస్ దీనా రెండవ వివాహం చేసుకున్నాడు. ఇద్దరూ కలిసి సిపిఐ (మావోయిస్టు) చైతన్య నాట్యమంచ్ (సిఎన్ఎం) ఆధ్వర్యంలో దండకారణ్యం లోని వివిధ ప్రాంతాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, గిరిజనులను మావోయిస్టు పార్టీ వైపు మరల్చారు. ఇద్దరు హిందీ, తెలుగు, కోయ భాషలలో పాటలు రచించి, పాడుతూ సిఎన్ఎం క్యాడర్లకు శిక్షణ ఇచ్చేవారు. సంజీవ్ భార్య పెరుగుల పార్వతి అలియాస్ దీనా 1992లో నల్లమల ప్రాంతంలోని పీపుల్స్ వార్ గ్రూపు అప్పర్ ప్లాటూన్ దళంలో చేరారు. తర్వాత పనగల్ దళంలో పనిచేశాక జన నాట్య మండలిలో చేరి 1998లో ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొందింది. 2004లో విశాఖపట్నం జిల్లా పరిధిలోని





గాలికొండ ఏరియా దళంలో 2007 వరకు పనిచేసింది. 2007లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ ఛత్తీస్‌గఢ్‌కు బదిలీఅయి అక్కడి చైతన్యనాట్య మంచ్‌లో చేరింది. దీనా ప్రస్తుతం రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పనిచేస్తున్నారు. మాడ్ డివిజన్ లో జరిగిన ఎన్‌కౌంటర్ నుంచి దీనా దీనా తప్పించుకున్నారు.

**45ఏళ్లు ఉద్యమంలోనే...**

గద్దర్ నాయకత్వంలో పనిచేసిన సంజీవ్ తర్వాత మణుగూరు దళంలో 1996లో చేరి డివిజనల్ కమిటీ సభ్యుడిగా ఎదిగాడు. తర్వాత ఏటూరు నాగారం, పాండవ, మహాదేవపూర్ దళాల్లో పని చేశాడు. 2001లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఉత్తర తెలంగాణా స్పెషల్ జోన్ కమిటీ పరిధిలో పని చేశాడు. అనంతరం 2003లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీకి బదిలీ అయ్యాడు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, సెక్రటేరియట్ సభ్యుడు, చైతన్య నాట్య మంచ్ (సిఎన్ఎం), దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నాడు.

**జనజీవన స్రవంతిలోకి రావాలి: సుధీర్‌బాబు రాచకొండ సిపి**

పోరు వద్దు ఊరు ముద్దు పిలుపును పునరుద్ఘాటిస్తున్నట్లు, అడవుల్లోని నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి రావాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు కోరారు. తెలంగాణా ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన అన్ని పునరావాస కార్యక్రమాలను అందిస్తుందని చెప్పారు. కాలం చెల్లిన సిద్ధంతాలను వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని మావోయిస్టులకు రాచకొండ సీపీ సుధీర్ బాబు పిలుపునిచ్చారు.

# మావోయిస్టు దంపతులు సరెండర్

- దశాబ్దాలుగా దండకారణ్యంలో పార్టీకి సేవలు
- గద్దర్‌కు ప్రధాన అనుచరుడిగా ఉన్న సంజీవ్

## రాచకొండ సీపీ ఎదుట లొంగిపోయిన సంజీవ్, పార్వతి



**ఎల్బీనగర్, వెలుగు:** మావోయిస్టు నేత సంజీవ్ అలియాస్ లింగు దాదా, అతని భార్య బొంతం పార్వతి అలియాస్ దీనా గురువారం రాచకొండ సీపీ సుధీర్ బాబు ఎదుట లొంగిపోయారు. వీరిద్దరూ పదేండ్ల పాటు దండకారణ్యంలో పని చేశారు. జన నాట్య మండలిని సంజీవ్ స్థాపించారు. ఇద్దరి సరెండర్‌కు సంబంధించిన వివరాలను సీపీ సుధీర్ బాబు ఎల్బీనగర్ క్యాంప్ ఆఫీస్‌లో మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌లోని యాప్రాల్ ప్రాంతానికి చెందిన మాల సంజీవ్.. 1980లో గద్దర్ నేతృత్వంలోని సీపీఐ పీపుల్స్ వార్‌లో కీలక సభ్యుడుగా ఉన్నారు. జన నాట్య మండలిలో అప్పటి సభ్యులైన దప్పు రమేశ్, దయ, విద్యా, దివాకర్‌తో కలిసి సుమారు 16 రాష్ట్రాల్లో పీపీల్స్ వార్ గురించి ప్రచారం చేశారు. ఆ తర్వాత గద్దర్ ముఖ్య అనుచరుడిగా పేరు తెచ్చుకున్నారు. 1982లో కరీంనగర్ హుజూరాబాద్ ప్రాంతానికి చెందిన పంజాల సరోజ అలియాస్ విద్యను పెండ్లి చేసుకున్నారు. 2002లో ములుగు అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో సంజీవ్ తప్పించుకోగా, విద్య చనిపోయింది. 1996లో సీపీఐ పీపుల్స్ వార్ గ్రూప్‌లో మణుగూరు దళంలో చేరి డివిజన్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. తర్వాత ఏటూరు నాగారం, పాండవ, మహాదేవపూర్ దళాల్లో వర్క్ చేశారు. 2001లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొంది ఉత్తర తెలంగాణ ప్రత్యేక జోనల్ కమిటీ పరిధిలో పనిచేశారు. 2003లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలోని చైతన్య నాట్య మంచ్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టారు.

### ఒక్కొక్కరిపై రూ.20 లక్షల రివార్డ్

ఉమ్మడి మహబూబ్ నగర్ పదర మండలానికి చెందిన బొంతం పార్వతి అలియాస్ దీన కూడా 1992లో నల్లమల ప్రాంతంలో మావోయిస్ట్ దళంలో చేరారని సీపీ సుధీర్ బాబు తెలిపారు. పీపుల్స్ గ్రూప్‌లో అప్పర్ ప్లాట్యా, దళం, పానగల్ దళం, జననాట్య మండలిలో చేరి 1998లో ఏరియా కమిటీ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టారు. 2004లో విశాఖపట్నం జిల్లా పరిధిలో ఏవోబీ ఎస్‌జెడ్ సీలో గాలికొండ ఏరియా దళంలో ఏసీఎంగా, 2007లో దండ కారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో.. తర్వాత చైతన్య నాట్య మంచ్‌లో చేరారు. అదే టైమ్‌లో మాల సంజీవ్, దీన పెండ్లి చేసుకున్నారు. ఇద్దరు కలిసి సీఎన్ఎంలో పనిచేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. 2018లో దీన ఎస్‌సీఎంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొందారు. ఇద్దరు కలిసి దండ కారణ్య ప్రాంతంలో గిరిజనులను మావోయిస్ట్ పార్టీ వైపు ఆకర్షించేలా పాటలు పాడుతూ బాధ్యతలు నిర్వహించారు. వీరికి తెలుగు, హిందీ, కోయ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉండడంతో సీఎన్ఎం కేడర్లకు శిక్షణ ఇచ్చారు. కాగా, సంజీవ్ 2002లో ములుగు జిల్లాల్లో అయిలాపూర్ అడవుల్లో జరిగిన ఈవోఎఫ్‌లో, 2005లో చత్తీస్‌గఢ్ బీజాపూర్ నేషనల్ పార్క్ ఏరియాలో ఈవోఎఫ్ నుంచి తప్పించుకున్నారు. దీన సైతం 2017లో మాడ్ డివిజన్‌లో జరిగిన ఈవోఎఫ్ సంఘటన నుంచి తప్పించుకున్నారు. అయితే, ఇద్దరిపై తలా రూ.20 లక్షల రివార్డ్ ఉన్నట్లు సీపీ వెల్లడించారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు జన జీవన స్రవంతిలో రావాలని కోరారు. పోరుకోసం కాకుండా ఊరు, కుటుంబ సభ్యుల కోసం వస్తే తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచేందుకు కృషి చేస్తుందని వివరించారు.

# లొంగిపోయిన మావోయిస్టు దంపతులు

- డీకేఎస్‌జడ్‌సీ సెక్రటేరియట్ సభ్యుడు సంజీవ్, ఆయన భార్య పార్వతి
- వారిపై రూ.20 లక్షల చొప్పున రివార్డు



లొంగిపోయిన సంజీవ్, పార్వతి దంపతులను చూపుతున్న పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

ఈనాడు, హైదరాబాద్: దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ)కి చెందిన కీలక మావోయిస్టు దంపతులు మాల సంజీవ్, పెరుగుల పార్వతి గురువారం రాచకొండ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇద్దరిపై రూ.20 లక్షల చొప్పున రివార్డు ఉందని, జనజీవన స్రవంతిలోకి వచ్చిన వారికి పునరావాస పథకం ఫలాలు అందేలా చూస్తామని పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అనారోగ్యం, ఇతర కారణాలతో వారు లొంగిపోయారన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యాప్రాల్‌కు చెందిన మాల సంజీవ్ ఎలియాస్ అశోక్ ఎలియాస్ లెంగుదాదా(62) ఛత్తీస్‌గఢ్ కేంద్రంగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటేరియట్ మెంబర్, చేతన నాట్య మంచ్(సీఎన్‌ఎమ్) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్నాడు. జననాట్య మండలి వ్యవస్థాపక సభ్యుడిగా వ్యవహరించాడు. గద్దర్ ముఖ్య అనుచరుడిగా గుర్తింపు పొందారు. 1996లో పీపుల్స్‌వార్ మణుగూరు సాయుధ దళంలో చేరారు. డివిజన్ కమిటీ సభ్యుడిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 2002లో ములుగు జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో సంజీవ్ తప్పించుకోగా.. ఆయన భార్య విద్య మృతి చెందింది. 2007లో నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలానికి చెందిన మావోయిస్టు పార్టీ సభ్యురాలు పెరుగుల పార్వతి ఎలియాస్ ఎలియాస్ దీనా(50)ను వివాహం చేసుకున్నాడు. ఇద్దరూ కలిసి చేతన నాట్య మంచ్ ఆధ్వర్యంలో దండకారణ్యంలో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా గిరిజనుల్ని మావోయిస్టు పార్టీ వైపు మళ్లించారు.